విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుక: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం నగరంలోని నూతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కలెక్టర్ సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మానాథ్ , డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, ఏఎస్పీ శ్రీనివాసరావు లతో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. తొలుత కలెక్టర్ కొంతమంది జిల్లా అధికారులు సమావేశానికి సకాలంలో రాకపోవడంతో కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, విద్యా సంస్థల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జాతీయ పతాకం వినియోగంలో తప్పనిసరిగా నియమాలను పాటించేలా జాగ్రత్త వహించాలన్నారు. డివిజన్, మండల స్థాయిల్లో ఉదయం 7:30 లోగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని జిల్లా స్థాయిలో ఉదయం 8.30 గంటలు పోలీస్ పేరెడ్ మైదానానికి హాజరై వేడుకలు జరుపు కోవలసి ఉంటుందన్నారు. ఈ వేడుక లలో 10 సంవత్సరాల లోపు పిల్లలను, 60 సంవత్సరాల పైబడి వయస్సు కలిగిన వృద్ధులు లేకుండా కోవిడ్ నిబంధనలు విధిగా పాటించేలా చూడాలన్నారు.అతిథులుగా వస్తున్న స్వాతంత్ర సమర యోధులు వారి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా తీసుకువచ్చి జాగ్రత్తగా వారి నివాసాలకు చేర్చే బాధ్యతను తప్పనిసరిగా తీసుకోవాల న్నారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు జిల్లా ప్రముఖులకు ఆహ్వానాలు పంపాలన్నారు.పోలీస్ పేరెడ్ మైదానంలో సోఫాలు కుర్చీలు ఎటువంటి ఫిర్యాదులు రాకుండా సజావుగా ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ పేరెడ్ మైదానంతో పాటు శ్రీ వెంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్రంలలో జాతీయ సమైక్యత తెలుగుదనాన్ని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.వేడుకలు జరిగే పోలీస్ కవాతు మైదానము, శ్రీ వెంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్రం పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు సజావుగా ఉండేలా చూడాలన్నారు.వేడుకలకు వచ్చే ఆహుతులు, ప్రజలు, విద్యార్థులకు మంచినీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా అభివృద్ధిని చాటి చెప్పే విధంగా వివిధ ప్రభుత్వ శాఖల శకటాలను, ప్రదర్శనశాలలను ఏర్పాటు చేయాలన్నారు.గృహ నిర్మాణం, మనబడి- నాడు నేడు కార్యక్రమాల అమలులో విశేష సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించేందుకు ప్రతిపాదనలు పంపాలన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో బి చిరంజీవి, డ్వామా ఐసిడిఎస్, మెప్మా పిడిలు వెంకటరావు,సౌజన్య,రవీంద్ర, ఐటీడీఏ పీవో మందా రాణి, డిటిసి బి చందర్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సాలెం రాజు, నగర ఉప కమిషనర్ చెన్నుడు, డీ ఈవో సుబ్బారావు ,ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ రంగ వరప్రసాద్, సిగ్నల్ సీఈవో పుల్లయ్య, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పెంచలయ్య, ప్రజా రవాణా అధికారి శేషయ్య, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేధింపులతోనే హర్ష ఆత్మహత్యాయత్నం

- దళితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు
- చలో కావలి విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు
- కావలి అఖిలపక్ష నేతలు వెల్లడి

విశాలాంధ్ర - కావలి : స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వేధింపులు తాళలేక తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పైడి హర్ష ఆత్మహత్యాయత్నానికి పాల్ప డి చావు బతుకుల మధ్య కొట్టు మిట్టాడుతున్నాడని టిడిపి పట్టణ కార్యదర్శి జ్యోతి బాబు రావు ఆరోపించారు. బుధవారం అఖిలపక్ష నేతలు దామా అంకయ్య (సీపీఐ జిల్లా సమితి కార్యదర్శి), తాళ్లూరు మాల్యాద్రి(సిపిఎం), జ్యోతి బాబురావు (టీడీపీ) కరవది బాస్కార్ (సిపిఐ ఎంయల్) సాయి విఠల్ (జనసేన) ఆధ్వర్యంలో స్థానిక జర్నలిస్ట్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో బాధిత దళితులకు న్యాయం చేసేంతవరకు ఈ ఉద్యమం ఆగదని తెలిపారు. దళితులపై జరిగిన దాడులలో పోలీస్ వైఫల్యం లేదనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కొండాపురం మండలం రామంజపురంలో ఓ దళిత బాలిక పై అత్యాచారం జరిగితే ఆనాటి డియస్పీ ప్రసాద్ రేప్ జరగలేదని తెలిపారని, కానీ మెడికల్ రిపోర్ట్ లో రేప్ జరిగినట్లు వచ్చిందన్నారు. రేప్ కు గురైన బాలిక తనపై అత్యాచారం చేసింది నలుగురు అని చెప్తున్నా ఇంతవరకు ఒకరినే అరస్ట్ చేయటానికి కారణం తెలపాలని పోలీసులను కోరారు. ముసునూరులో దళిత యువకుడు కరుణాకర్ ఆత్మహత్య చేసుకుంటే అఖిలపక్షం పోరాటం చేస్తే కేసును ఫైల్ చేశరన్నారు. పైడి హర్ష ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, పోలీసుల వేధింపులు కారణంగా ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన పైడి హర్ష పైనే కేసు నమోదు చేశారని వాళ్ల భార్య, అతని తల్లి ఇచ్చిన ఫిర్యాదు పై ఇంత వరకు చర్యలు లేవన్నారు. అది మరవకముందే ఉలవపాళ్ళ పెట్రోల్ బంకులో పనిచేస్తున్న గోచిపాతల తేజపై వైసీపీ నేతలు మహేనాయుడు ఆయన అనుచరులు కాళ్లతో, కర్రలతో, రాడ్లులతో దాడి చేస్తే 307 కేసు బుక్ చేయకుండా స్టేషన్ బెయిల్ ఇవ్వటం ఇది జిల్లా ఎస్పీ కి కనబడటం లేదా? అన్నారు. పైడి హర్ష విషయంలో పూర్తిగా ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, పోలీసులే కారణం అన్నారు. వారిపై ఇంత వరకు కేసు ఎందుకు బుక్ చేయలేదో తెలపాలన్నారు. ఇలా దళితులపై దాడులు జరిగినా పోలీస్ వ్యవస్థ న్యాయం చేయకపోవటం వల్లే చలో కావలి పిలుపునిస్తే ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు లేకుండా ప్రభుత్వం, పోలీసులు చేస్తున్నారన్నారు. జీవో నెం 1 తీసుకు వచ్చి ఈ ప్రభుత్వం బ్రిటీష్ పాలనను కొనసాగించాలంటే అది కుదరదన్నారు. నేను వస్తే మీ భవిష్యత్ మారుతుందని ముద్దులు పెట్టిన జగన్మోహన్ రెడ్డి దళితుల ఆత్మహత్యలకు కారణం అవుతున్నారన్నారు. చలో కావలి కార్యాక్రమానికి పోలీసులు ఎన్ని అడ్డంకులు కల్పించినా జయప్రదం చేసిన ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అలానే దళితులపై దాడులకు ప్రేరేపించిన, చేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకొనే వరకు ఈ ఉద్యమం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కొప్పోర్తి నాగరాజు, సుర్యప్రకాష్, శివ, మురళి, అజయ్, రవి, నారాయణ పాల్గొన్నారు.

నిరుపేద గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - కావలి : మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు బుడంగుంట లోని నిరుపేద గిరిజనులైన 100 మందికి హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం దుప్పట్లు, బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు. రేపల్లె పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ చంద్ర తల్లి సాలెమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగాఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విజయ్ చంద్ర మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించి, మంచి స్థాయికి తీసుకురావాలని తద్వారా అధికారులుగా తయారవుతారని తెలిపారు. చదువుల విషయం లో శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నాచిన్ననాటి బాల్యమిత్రుడు సయ్యద్ ఘనీభాష తాను చేస్తున్న మంచి కార్యక్రమాలు నాకు ఎంతగానో నచ్చాయని తనను సంప్రదించి ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, నాతో పాటు మా కుటుంబ సభ్యులందరు నిరుపేదల మధ్య ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. హ్యాపీ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్. ఖాదర్ బాషా మాట్లాడుతూ తల్లి జ్ఞాపకార్థం నిరుపేదల చెంత పుట్టి, పెరిగిన స్వగ్రామమైన కావలిలో స్నేహితుల సాకారంతో నిర్వహించడం చాలా ఆనందంగా ఉంద న్నారు. ప్రార్థించే పెదవులకన్నా, సాయంచేసే చేతులు మిన్నా అని విజయ్ చంద్ర దాతృత్వాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీభాష, సంస్థ సలహాదారులు చేవూరి ప్రభయ్య, కుమ్మరికుంట అనిల్ కుమార్, శివ కుమార్, షేక్ షాహుల్, విజయ్ చంద్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉన్నతంగా రాణిస్తే అత్యున్నత శిఖరాలకు చేరుతారు : ఆర్డీఓ

విశాలాంధ్ర- నెల్లూరు : విద్యార్థులు క్రీడల్లో ఉన్న తంగా రాణిస్తే అత్యున్నత శిఖరాలకు ఎదుగు తారని ఆత్మకూరు ఆర్డీఓ ఎస్ కరుణ కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర జిల్లాల అండర్ -19 రాష్ట్రస్థాయి ఎస్ జీఎఫ్ నెట్ బాల్ పోటీలను రాష్ట్రక్రీడాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కాలువ నరసింహులు, ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులతో కలసి ఆమె లాంఛ నంగా ప్రారంభించారు. తొలుత జాతీయ పతకాన్ని, క్రీడా పతాకాన్ని ఎగురవేసి క్రీడా కారులతో గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమని, ప్రస్తుతం గ్రామీణ స్థాయి క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి ఎదిగేందుకు ప్రోత్సాహం అందిస్తున్నారని, విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అత్యున్నత స్థాయిలో రాణించాలన్నారు. ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు స్థాయి పెంచేలా రాష్ట్రస్థాయి పోటీలు ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో నిర్వహించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజక వర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి క్రీడల పట్ల అమితాసక్తి ఉందని, క్రీడాకారులను ఆయన అన్ని విధాలుగా ప్రోత్సహిస్తారని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని, మరిన్ని రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలు ఆత్మకూరు పట్టణంలో నిర్వహించేలా నిర్వాహ కులు చొరవ చూపాలని సూచించారు. వారి వెంట డిప్యూటీ డీఈఓ హరిప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంఈఓ నజీర్ బాష, హెచ్ యం శేషాద్రివాసు, కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఒంటేరు మల్లికార్జున, పీడిలు సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

కాలువ పుడికతీత పనులను పరిశీలించిన ఎంపీడీఓ

విశాలాంధ్ర- నెల్లూరు : ఆత్మకూరు మండలం మహిమలురు లోని కాలువ పుడికతీత పనులను బుధవారం ఆత్మకూరు ఎంపీడీఓ సి శ్రీనివాసులు పరిశీలించారు. గ్రామ ప్రజలు ఇచ్చిన పిర్యాదు మేరకు మహిమలూరులోని పలు ప్రాంతాలలో పర్యటించి అక్కడ చేసిన బ్లీచింగ్ కార్యక్రమాలను పరిశీలించారు తూర్పు వీధిలో వున్న మట్టి కాలువ పూడికతీత పనులు పర్యవేక్షించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా వుండాలని, దోమల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

కోర్టు కేసులో ఉన్న పొలంలో తహశీల్దార్ తీర్పు ఇవ్వడం ఏమిటి

- బాధితులు కూరపాటి ప్రసాద్, సునంద

విశాలాంధ్ర - కావలి : జలదంకి మండలం దాసరి అగ్రహారం గ్రామంలోని సర్వే నెం 927/1, 2 లలో ఇరువురు మధ్య పొలం వివాదం కేసు కోర్టులో నడుస్తున్నా జలదంకి తహసీల్దార్ పద్మావతి ఏకపక్షంగా ఒకరికి అనుకూలంగా, మాకు వ్యతిరేకంగా చేస్తూ నియంతలా వ్యవహరిస్తుందని దాసరి అగ్రహారం గ్రామానికి చెందిన భాధితులు కూరపాటి ప్రసాద్, సునంద ఆరోపించారు. బుధవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ 2006 సంవత్సరం లో పసుపు, కుంకుమ క్రింద మా తండ్రి నారా మల్లయ్య జలదంకి మండలం దాసరి అగ్రహారం గ్రామంలో 9 ఎకరాల 60 సెంట్లు భూమి రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని కూరపాటి సునంద, మహేష్ తెలిపారు. అయితే 2007 సంవత్సరం లో అదే గ్రామానికి చెందిన మేకల రామయ్య అనే అతను 3 ఎకరాల9 సెంట్లు భూమి మాది అని వస్తే మేము కోర్టుకు వెళ్లామన్నారు. అప్పటి నుంచి ఈ వివాదం కోర్టు లో నడుస్తుందన్నారు. అయితే తాజాగా మేము మినుమ పంట వేసి ఉంటే తహసీల్దార్ అనుమతితో నా పొలంలో బోర్డులు నాటి నా పొలంలో ఉన్న మినుమ పంటను దున్నేశారన్నారు. దీంతో మాకు 2 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందన్నారు. ఈ విషయాన్ని మండల తహసీల్దార్ పద్మావతికి తెలియజేస్తే ఆమె స్పందించలేదన్నారు. అనంతరం కావలి ఆర్డీవో తో పాటు జిల్లా కలెక్టర్ కు స్పందనలో జరిగిన విషయాన్ని అర్జి రూపంలో ఇచ్చామన్నారు. కానీ మాకు ఇంతవరకు న్యాయం చేయలేదన్నారు. అసలు కోర్టులో ఉన్న భూమి విషయంలో మండల తహసీల్దార్ పద్మావతి జోక్యం ఏమిటని ప్రశ్నించారు. పొలంలో బోర్డులు నాటించి దున్నేటట్లు చేసే అధికారం ఆమెకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. అలానే దీని వెనుక అధికార పార్టీ నేతలతో పాటు విఆర్వో, ముదాంకు సంబంధాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించకపోతే న్యాయస్థానం ద్వారనే వారికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నారా క్రిష్టారావు పాల్గొన్నారు.

గొబ్బెమ్మల పండుగకు మెరుగైన ఏర్పాట్లు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేష న్: నెల్లూరు నగరం లోని రంగ నాయకు లపేట తిక్కన పార్కు వద్ద పెన్నానదిలో గొబ్బెమ్మల పండు గకు సంబంధించిన ఏర్పాట్లను నగర శాసనసభ్యులు పి.అనిల్ కుమార్ యాదవ్ బుధవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ గొబ్బెమ్మల పండుగ సందర్భంగా పెన్నా నదిలో ఏర్పాట్లను పరిశీలించి, కార్పొరేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండేళ్ళు కోవిడ్ కారణంగా గొబ్బెమ్మల పండుగను సరిగా నిర్వహిం చుకోలేక పోయామన్నారు. ఈ ఏడాది జనవరి 18 సాయంత్రం గొబ్బెమ్మల పండుగ నాడు జిల్లా నలుమూలల నుంచి దేవతాప్రతి మలు పెన్నానదికి తీసుకొస్తారని ప్రజలందరూ దర్శించుకునే భాగ్యం కలుగుతుందన్నారు. గొబ్బెమ్మల పండుగ నాడు పెన్నానది వద్ద ఆర్కెస్ట్రా, గేమ్స్ సౌకర్యాలు కల్పిస్తూ పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చేలా రూపకల్పన చేశామన్నారు. గొబ్బెమ్మల పండుగ నాడు ప్రజలు అధిక సంఖ్యలో వస్తారని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండ మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచిం చారు. ముఖ్యంగా శానిటేషన్, లైటింగ్ వంటి పనులు జాగ్రత్తగా చూసు కోవాలన్నారు. మహిళా పోలీసులను అధికంగా నియ మించాలని సూచించారు.. చుట్టుపక్కల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు లేకుండ చూడా లన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండి. ఖలీల్అహ్మద్, కార్పొరేటర్లు షేక్ అస్మ, ఓబిలి రవిచంద్ర, శ్రీ రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ ఇలపాక శివకుమార్ఆచారి, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు ఏపీఎన్జీ వో భవనం నందు నెల్లూరు యన్ జీ ఓ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి పెంచల రావు, నాయుడు. వెంకటస్వామి చేతుల మీదుగా ఆల్ ఆంధ్రప్రదేశ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం 2023 వ సంవత్సరం టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘంను బలోపేతం చేసుకోవాలని ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదించి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆంజ నేయ వర్మ, కోశాధికారి బండారుపల్లి. వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, వెంకటగిరి అధ్యక్షుడు గిరిబాబు, నాల్గవ తరగతి రాష్ట ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు జి. నాగేశ్వర రావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కలపాటి. సందీప్ చక్రవర్తి, దేవరపల్లి. విధ్యా సాగర్, అసోసియేట్ అధ్యక్షులు ఆర్. భాస్కర్ రావు పాల్గొన్నారు.

కోలాహలంగా బీదా రవిచంద్ర జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కావలి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర జన్మదినం సందర్భంగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు ఆధ్వర్యంలో బుధవారం కావలి టిడిపి కార్యాలయం వద్ద జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో భారీ కేకును కత్తిరించి, వచ్చిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో తన ఆధ్వర్యంలో బీద రవిచంద్ర జన్మదిన వేడుకలను నిర్వహించడం, దానికి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి రావడం చాలా సంతోషంగా ఉందని, కావలి నియోజకవర్గం నుండి బీద రవిచంద్ర కి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ, ఆయన నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నామన్నారు.

ఓవెల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని ఓవెల్ మినర్వ పాఠశాలలో బుధవారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. వేడుకల్లో భాగంగా పిల్లలు గోదాదేవి, హరిదాసుల వేష ధారణతో అలారించారు. ముగ్గుల పోటీలు, గాలి పటాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉపా ధ్యాయ బృందం కలిసి పిల్లలకు భోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సురేష్ సంక్రాంతి పండుగ విశిష్టతను పిల్లలకు వివరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు. పిల్లలు ప్రదర్శించిన వివిధ సంస్కృతిక కార్యక్ర మాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందంగా పాల్గొన్నారు.

నలందలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - కావలి: తెలుగు ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకొనే సంక్రాంతి పండుగను పట్టణంలోని నలంద విద్యా సంస్థలు అత్యంత కోలాహలంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి నగర్ లోని నలంద ఇంగ్లీష్ మీడియం హైస్కూలు ఆవరణంలో బుధవారం కన్నుల పండుగ గా నిర్వహించారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు, పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నలంద విద్యా సంస్థల చైర్మన్ ఎం.డి.మజహర్ మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు జాతి కళ ఉట్టిపడేలా వస్త్రధారణ గావించడం, పట్టుగౌను నుండి పట్టు చీరలు వరకూ రంగు, రంగుల్లో రావడం, భోగిమంటలు వేసి చిన్నారులకు భోగి పళ్ళు పోయడం, మొదలగు వాటి వల్ల సంక్రాంతి పండుగ సాంప్రదాయాన్ని అందరికి తెలిసేలా ప్రదర్శించడం జరిగిందన్నారు. నలంద ప్రాంగణం అంతా ఇంద్రధనస్సుల్లా కళ్ళు మిరుమిట్టు గొలిపాయని, ఈ రోజు చాలా చాలా సంతోషంగా ఉందని తెలిపారు. డైరెక్టర్ ఎం.డి.ఫహీమ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తమ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకారంతో ఎంతో ఘనంగా నిర్వహించ గలిగామని, విద్యార్థులకు గాలి పటాలు, వారి తల్లులకు ముగ్గుల పోటీలు, అలాగే విద్యార్థులు గొబ్బెమ్మ పాటలు పాడుతూ నృత్యం చేయడం, నలంద ప్రాంగణం అంతా రంగు రంగు కాగితాలు, మామిడి తోరణాలు, చెఱకు గెడలు, ముగ్గులతో అలంకరించడం అలాగే విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఇవన్నీ చూస్తే చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నలంద కళాశాల ప్రిన్సిపాల్ షేక్ జిలాని భాషా, ప్రిన్సిపాల్ కె. నాగజోత్స్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి వేడుకలు

విశాలాంధ్ర- నెల్లూరు : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు పాఠశాలల్లో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు. పాఠశా లలకు గురువారం నుండి సంక్రాంతి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో విద్యా ర్థు లకు పండుగల విశిష్టతను తెలియ చేసేందుకు పాఠశాలల్లో సంక్రాంతి వేడుకలను నిర్వహంచినట్లు పాఠశాలల యాజమాన్యాలు తెలిపాయి. పట్టణం లోని ప్రగతి ఇంగ్లీషు మీడియం పాఠశా లలో సంక్రాంతి సంబరాలను కరెస్పాండెంట్ ఎస్ రామ మోహన్ రెడ్డి, డైరెక్టర్ అమరవాతిల ఆధ్వర్యంలో నిర్వహించారు. హరిదాసు, బూడబుక్కల వేషధారణ, ఆటపాటలతో విద్యార్థు లకు పండుగల విశిష్టతలను గురించి వివరించారు. అనంతరం పండుగలను కుటుంబసభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులను దీవించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కలిసిన మంత్రి కాకాని

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు నెల్లూరు పర్యటన కు విచ్చేసిన సందర్భంగా వారి నివాసం స్వర్ణ భారత్ ట్రస్ట్ లో బుధవారం ఉదయం రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడుతూ జిల్లాకు విచ్చేసిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కి నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపామన్నారు. జిల్లా నుండి అంచలంచలుగా ఎదిగి భారత ఉపరాష్ట్రపతి స్థానాన్ని అలంకరించి జిల్లాకు ఎన్నో ప్రఖ్యాత జాతీయ స్థాయి సంస్థలు వచ్చేందుకు కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. మాజీ ఉప రాష్ట్రపతి ఆకాంక్షలకనుగుణంగా విశిష్ట అధ్యయన కేంద్రంలో ప్రముఖ తెలు గు కవుల విగ్రహాలను ప్రతిష్టించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఇతోధికంగా సేవ చేసిన వ్యక్తి వెంకయ్య నాయుడని, అటువంటి వ్యక్తిని గౌరవించుకోవటం మన కనీస ధర్మమని అన్నారు.

పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

పోటాపోటీగా ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్‌పేట మండలంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముందస్తుగా పలు పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో మంగళవారం నుంచి సెలవులు ప్రకటించడంతో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహిం చారు. విజేతలను ఎంపిక చేశారు. ముందస్తుగా భోగి మంటలను వేసి సంబరాలు జరుపు కున్నారు. ఆటపాటలతో జాతీయ నాయకుల వేషధారణలతో సంతోషంగా జరుపుకున్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. అదేవిధంగా కావలి ఎడవల్లి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలను ఎంపిక చేశారు. జనవరి 26న బహు మతులు అందజేస్తామని హెచ్ఎం తెలిపారు. మహిళా పోలీస్ మౌనిక మాట్లాడుతూ బాలికలను ఎవరైనా ఈవ్ టీజింగ్ చేస్తే వెంటనే ఉపాధ్యాయు లకు ,సచివాలయ మహిళా పోలీస్ కు తెలియజేయాలని సూచించారు. ఏఎస్‌పేట లోని ఠాగూర్ రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ రమణారెడ్డి, హెచ్ఎం దొరస్వామి రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విజేతలను ఎంపిక చేసి బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సచివా లయ మహిళ పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాం: మంత్రి

విశాలాంధ్ర- ముత్తుకూరు: గత ఎన్నికల ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాడని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసె సింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ముత్తుకూరు లోని రాజీవ్ గాంధీ కాలనీ, సివిఆర్, మధురా నగర్, ఆదాల నగర్, రామ్ నగర్ కాలనీలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు అధికారులకు వస్తే తాము నెరవేరుస్తామని చెప్పిన హామీ లన్ని నెరవేర్చారన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అనుతున్నాయా లేదా అనే విషయాలను కూడా తెలుసుకొని ఎందుకు గడపగడపకు కార్యక్ర మం నిర్వహిస్తున్నా మన్నారు. జీవో నెంబర్ వన్ జారీ చేయడంపై ప్రతిపక్ష పార్టీలన్నీ వ్యతిరేకిం చడం ఒకసారి కాదని ఆయన తెలిపారు. పోలీసులు ఎవరికైనా అనుమతులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, అయితే ఇరుకు సందుల్లో కాకుండా ఊరు బయట ఖాళీ ప్రదేశాల్లో సభలు ర్యాలీ నిర్వహించుకోవచ్చు అని పోలీసులు చెబుతున్న పట్టించు కోకుండా ప్రతిపక్ష పార్టీలు జీవో నెంబర్ వన్ రాజ్యాంగ ఉల్లంగనని చెప్పడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, జడ్పిటి సభ్యులు బందులు వెంకట రమణయ్య, ఎంపీపీ గన్నవరపు సుగుణ, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు, నవీద్ భాషా, నాయకులు కాకుటూరు లక్ష్మణ్ రెడ్డి, సర్పంచ్ బూదురు లక్ష్మి పాల్గొన్నారు.

సంక్రాంతి వేడుకలలో సంప్రదాయ ఆహారం ప్రదర్శన: హెచ్ఎం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని గోనుపల్లి ఉన్నత పాఠ శాలలో సంక్రాంతి సంబ రాలు ఘనంగా నిర్వహిం చారని ప్రధానో పాధ్యా యులు అచార్య నాగేంద్ర కుమార్ తెలిపారు. అయన మాట్లాడుతూ మొదట విద్యార్థులచే సామాజిక సంప్రదాయ ఆ హారం ప్రదర్శన కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల వంటలతో రుచి కరమైన ఆహా ర పదార్థాలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను గోనుపల్లి గ్రామ స ర్పంచ్ గోతాటి నారాయణమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ మస్తాన్, మ హిళా సంరక్షకురాలు యామినీ, మరియు ఉపాధ్యాయులు తో కలిసి ప్రారంభించి , సందర్శించ డం మరియు వాటిలో మంచి పదార్థా లు తయారుచేసిన విద్యార్థులు 6గురుని విజేతలు గా ఎంపికచేసి బహుమతులు అందజేశారని, అనంతరం గాలి పటాల ప్రదర్శనలో విద్యార్థులు వివిధ రకాల గాలి పటాలు ఎగురవేశారు. దానిలో ముగ్గురువిద్యార్థు లను ఎంపిక చేశారని తరువాత విద్యార్థినిలకు సంప్రదాయ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని. అం దులో 6టీములు (జూనియర్స్ -3, సీనియర్స్ 3) విజే తలుగా ప్రకటించారు. క మ్యూనిటి లంచ్ ను రాజేశ్వరి (తెలుగు) ఉపాధ్యాయిని అంద జేశారు. మధ్యాహ్నం 3గంటల సమయం నుండివిజేతలకు బహుమతులు ప్రదానం ఎఈ, ఆర్ డబ్ల్యూఎస్ శ్రీఆంజనేయులు ,ప్రధానోపాధ్యా యులుఅచా ర్య నాగేంద్ర కుమార్,ఈఏఉమా మహేశ్వరి మరియు ఉపాధ్యా యులు విజెతలకు బహుమ తులు అందజేశారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు న రేంద్ర, శ్రీనువాసులు, విజయల క్ష్మి, పరంధామయ్య, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, కుమారి విజయ, ప్ర సాద్ , ప్రభావతి లు , గాలి శంకరమ్మ (మధ్యాహ్నభోజన నిర్వాహకురాలు), ఆదిలక్ష్మి (ఆయా) మరియు పులగల నరసింహ లు (వాచ్ మెన్) పాల్గొన్నారని ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర కుమార్. యస్ తెలిపారు.

పెనుబర్తి క్రికెట్ పోటీ లలో సచివాలయం ఎంప్లాయిస్ గెలుపు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని పెనుబర్తి గ్రామంలో టీడీపీ ఉపా ధ్యక్షు డు ఎస్డి. కాజా మొహిద్దీన్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో బుధవా రం సాయంత్రంరాపూరు మండల సచివాలయ ఎంప్లాయిస్ టీం, పెనుబర్తి సి టీం ఆడడం జరిగిందని, సచి వాలయం టీం 6 వికెట్ల తేడాతో గెలవడం జరిగిందని, మొదట బాటింగ్ చేసిన పెనుబర్తి టీం 10 ఓవర్స్ కి 82 రన్స్ చేయగా సచివాలయం టీం 10 బాల్స్ మిగిలి ఉండగానే గెలి చేసారు, సచివాలయం ఎంప్లాయిస్ టీం కెప్టెన్ వల్లెపు. నరేంద్ర, వైస్ కె.ప్టెన్ జడపల్లి. రత్నయ్య ఇతర టీం మెంబెర్స్ పాల్గొ న్నారు.మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా పద్మినే ని.శ్యామ్ నిలిచారు.

రేపు గడపగడపకు మనప్రభుత్వంను విజయవంతం చేయండి: సర్పంచ్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మ కంగా నిర్వ హిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమం మండలం లోని అమ్మపాలెం పంచా యతీలో జరుగు తుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అమ్మ పాలెం సర్పంచ్ చెన్నెబోయిన ఓబులుకొండయ్య బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శు క్రవారం మండలంలోని అమ్మపాలెం పంచాయతీ లోని బంగా రక్కపాలెం గ్రామంలో ఉదయం 8.30 గంటలకు గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. మండలంలోని జడ్పిటీసీ ఇంటూరి భారతి,ఎంపీపీ పొనుగోటి మౌనిక, మండలంలోని సర్పంచ్ లు, ఎంపిటిసిలు, గ్రామ మండలవైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగో లు మండలంలోని అనంత బొట్లవారి కండ్రిక జక్కపల్లి గూడూరు లోని హరిజనవాడ అరుంధతివాడలలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిపర్యటించారు. నియోజక వర్గంలో ఏఇంటికి వెళ్లినా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలలో ఏదో ఒకలబ్ధి చేకూరిందని గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ల మంజూరుకు కూడా అష్టకష్టాలు పడవలసి వచ్చేదని ఈరోజు ప్రతినెల ఒకటవ తేదీ వాలంటీర్లు తలుపు తట్టి పెన్షన్ అందిస్తా రన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కోసం కార్యాలయాలయాల చుట్టూ తిరగకుండా సొంత గ్రామంలోనే సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు సత్వర సేవలందిస్తున్నామన్నారు . మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కావాలంటే మరొకసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో ఆయనవెంట వైసీపీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, ఎస్‌జివి కండ్రిక సర్పంచ్ మాచర్ల ఏబి కండ్రిక సర్పంచ్ బత్తల శ్రీనివాసులు, జక్కపల్లి గూడూరు సర్పంచ్ బండ్ల సురేష్ , మండలం లోని పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

చుంచులూరులో సంక్రాంతి క్రీడా పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండలం చుంచులూరు గ్రామ మాజీ సర్పంచ్ ముద్దులూరు వెంకటరాజు స్మారక సంక్రాంతి క్రీడా పోటీలను ప్రముఖ బిజేపీ నాయకులు ఎస్.వి సుబ్బరాజు చుంచులూరు గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పల్లె పండగ సంక్రాంతిని సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవడంలో భాగంగా ఈ క్రీడా పోటీలు నిర్వహి స్తున్నామని,క్రీడలు మానసిక శారీరక వికాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని,క్రీడల వలన మానవ సంబంధాలు మెరుగవు తాయని అన్నారు. ఈ క్రీడా పోటీలలో క్రికెట్,బాల్ బ్యాడ్మింటన్, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించనున్నారు.మొదటగా క్రికెట్ టోర్నమెంట్ తో ఈ పోటీలను ప్రారంభించారు.క్రికెట్ పోటీలో 30 జట్లు తలప డనున్నాయి. ఈరోజు జరిగిన పోటీలలో ఇర్లపాడు, కదిరినాయుడు పల్లి, ఎగువ పల్లి, రాజుపాలెం బి,చుంచులూరు సి,జట్లు విజయం సాధించా యి. అనంతరం చుంచులూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నైతిక విలువలు అనే అంశం మీద వ్యాసరచన పోటీ, రంగవల్లుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చుంచులూరు సర్పంచ్ చీలపోగు చామంచయ్య,మాజీ సర్పంచులు దువ్వూరు జయదేవ్,యలగాల వెంకటేశ్వర్లు, విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కలిశెట్టి వెంకట రమణయ్య, విశ్రాంత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ చీర్ల రామకృష్ణారెడ్డి, మోహన్ రాజు, నాగరాజు, బత్తలపల్లి రోశరెడ్డి, కోట విజయభాస్కర్ రెడ్డి, ఇందూరు విష్ణు కుమార్ రెడ్డి, కలిశెట్టి రాజేంద్రకుమార్, కర్యాపుల రమణయ్య, దయాకర్ రెడ్డి, యల్లంరాజు కృష్ణం రాజు, చుంచులూరు ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రమేష్, సురభి బోయిన శేషయ్య, ఈదల కొండయ్య, మహమ్మద్ రఫీ, బాసిరెడ్డి శివ, సుమన్, వనం నరసింహులు, కూరాకు కృష్ణయ్య, తంగేడు పల్లి శ్రీను, సుబ్బయ్య, బోటిక శ్రీనివాసులు, వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు.

లక్షలాది మంది మనసు దోచుకున్న శుభమస్తు షాపింగ్ మాల్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగరం లోని శుభమస్తు షాపింగ్ మాల్ లక్షలాది మందిమనసు దోచుకుం దని నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శుభమస్తు షాపింగ్ మాల్ లో నిర్వహించిన లక్కీ డ్రాలో గెలుపొందిన విజేతలకు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ బుధవారం బహుమ తులను అందజేశారు. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ శుభమస్తు షాపింగ్ మాల్ లో సంక్రాంతి సంబరాల్లో భాగంగా గత 9 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం లక్కీ డిప్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. శు భమస్తు షాపింగ్ మాల్ అధినేత బయ్యా వాసు, బయ్యా రవి ఆధ్వర్యంలో లక్కీ డిప్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది నిర్వహించిన లక్కీ డ్రాలో విజేతగా గెలుపొందిన దినకర్ 75,000 వేల రూపాయల విలువైన ఎలక్ట్రికల్ స్కూటర్ బహుమతిగా రావడం జరిగిందన్నారు. ఒక్క షాపింగ్ మాల్ తో మొదలైన వీరి ప్రయాణం అంచెలంచెలుగా మొదలై రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దార్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా బీద రవిచంద్ర జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- నెల్లూరు: అల్లూరు అల్లూరు టీడీపీ నాయకులు బుధవారం నూకల పాటి వారి కళ్యాణ మండపంలో మాజీ ఎమ్మెల్సీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 100 మందికి పైగా రక్తదానం చేశారని అలాగే 600 మందికి పైగా అన్నదానం నిర్వహించారు. ఇలాంటి జన్మదిన వేడుకలను బీద రవిచంద్ర మరెన్నో జరుపుకొని పార్టీలో ఉన్నత పదవులకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బుల్ల కృష్ణారెడ్డి బండి శ్రీనివాసరెడ్డి పోలిశెట్టి హర్షిత్ రెడ్డి పాల్గొన్నారు.

బాధితులకు రూ. 20.69 లక్షల పరిహారం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ప్రెసిడెంట్ జింకా రెడ్డి శేఖర్ తీర్పు బాధితులకు అందాల్సిన బీమా మొత్తం రూ. 20,68,729లు చెల్లించాలని నెల్లూరు జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమిషన్ ప్రెసిడెంట్ జింకా రెడ్డి శేఖర్ సోమవారం తీర్పు ఇచ్చారు. ఈ మేరకు హెచ్ డీఎఫ్ సీ స్టాండర్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీని ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి.. నెల్లూరు బీ వీ నగర్ కు చెందిన జవంగుల రాధాదేవి 2018 ఏప్రిల్ లో హౌసింగ్ లోన్ తీసుకొని దాని కోసం రూ.20,68,729లు బీమా తీసుకుంది. బీమా దారు అయిన రాధాదేవి 2018 సెప్టెంబరు లో మరణించగా నామినీ దారులైన కుటుంబ సభ్యులు తమకు అందాల్సిన బీమా కోసం ఇన్సూరెన్స్ కంపెనీని కోరగా వారు తిరస్కరించారు. దీంతో బీమా కోసం 2021 జూలై 9న వినియోగదారుల కమిషన్ ను నామినీ కుటుంబ సభ్యులు ఆశ్రయించారు. ఈ మేరకు కేసు దాఖలు చేసి హెచ్‌డీఎఫ్‌సీ స్టాండర్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు, మేనేజర్‌ను ప్రతివాదిగా చేర్చారు. కేసును విచారించిన వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ జింకా రెడ్డి శేఖర్ హెచ్‌డీఎఫ్‌సీ స్టాండర్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ సేవా లోపాన్ని నిర్ధారించి బాధితులకు రూ. 20,68,729 లు 2020 సెప్టెంబర్ 11వ తేదీ నుంచి 9 శాతం వడ్డీతో చెల్లించాలని, కోర్టు ఖర్చుల నిమిత్తం రూ.3 వేలు తీర్పు వెలువడిన 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించారు. తీర్పు కార్యక్రమంలో సభ్యులు వెంకటేశ్వర్లు, బాల సుధా పాల్గొన్నారు.

ఓటీయస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: మేయర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): ఓటీఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు కార్పొరేషన్ మేయర్ స్రవంతి జయవర్ధన్ పిలుపునిచ్చారు. బుధవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 17వ డివిజన్ ఆకుతోట 17/2 సచివాలయం లో జగనన్న సంపూర్ణ గృహహక్కు (ఓ.టీ.యస్) పథకం ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారులకు గృహయాజమాన్య హక్కు ధ్రువీకరణ పత్రాల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతిజయవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వైయస్సార్ సేవాదళ్ అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిల ఆదేశాల మేరకు రూరల్ నియోజకవర్గంలోని 17వ డివిజన్ ఆకుతోట 17/2 సచి వాలయ పరిధిలోని ఓ.టీ.యస్ పథకం లబ్ధిదారులకు గృహ యాజమాన్య హక్కు ధ్రువీక రణ పత్రాలను అందించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నత ఆశయాలతో రూపుదిద్దుకున్న జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం అమలులో భాగంగా వన్ టైం సెటిల్మెంట్ (ఓ.టీ.యస్) తో పేదలందరూ గృహ యాజమాన్య హక్కు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ కార్పొరేటర్ పేనేటి సుధాకర్, ఆర్ఐ పద్మ, స్థానిక వైసిపి నాయకులు,సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

అరుదైన ఘనత..

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి మెడికల్ కళాశాల, ఫోరెన్సిక్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.జెడ్.శశికాంత్ కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర మంత్రిత్వ హోం శాఖ న్యూ ఢిల్లీ, నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ, డైరెక్టరేట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్సెస్ సర్వీసెస్ సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా చేపట్టిన ఆర్టికల్ కాంపిటీషన్ లో నెల్లూరు నగరానికి చెందిన ఏసీ సుబ్బారెడ్డి మెడికల్ కళాశాల సత్తా చాటింది. దేశ వ్యాప్తంగా 8 వేల ఆర్టికల్స్ పోటీ పడగా, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు గాను 90 ఆర్టికల్స్ ఎంపిక అయ్యాయి. ఇందులో నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా.జెడ్.శశికాంత్ పంపిన 2 ఆర్టికల్స్ చోటు దక్కించు కున్నాయి. ఫిబ్రవరి 2,3,4 తేదీలలో గాంధీనగర్, గుజరాత్ నందు దాదాపు వెయ్యి మంది దేశ, విదేశీ ప్రతినిధులతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 25 వ జాతీయ ఫోరెన్సిక్ సైన్సెస్ (ఎఐఎఫ్ఎస్‌సి) 2023 పురస్కరించుకుని నిర్వహించిన ఆర్టికల్ పోటీల్లో నెల్లూరు కు స్థానం దక్కడం అభినందనీయం. దేశ వ్యాప్తంగా నిర్వహించిన కాంపిటీషన్ లో నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి మెడికల్ కళాశాల కు అరుదైన ఘనత దక్కడంతోఫోరెన్సిక్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. జెడ్.శశికాంతు, పలువురు అభినందనలు తెలిపారు.

ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): నెల్లూరులోని ఎన్టీఆర్ నగర్ సరస్వతీ నగర్ లోని ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థినిలు వేసిన ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నాయి. రంగవల్లులను తీర్చిదిద్దడానికి విద్యార్థిని లు, పాఠశాల మహిళా ఉపాధ్యాయులు, మహిళా సిబ్బంది పోటీపడ్డారు. అందమైన రంగవల్లులు విద్యార్థినుల సృజనాత్మకత కు అద్దం పట్టాయి. విద్యార్థులు గాలిపటాలు ఎగరవేశారు. ఓవెల్ విద్యాసంస్థల సీఈవో వేణు మాట్లాడుతూ భోగి, సంక్రాంతి, కనుమ పండుగల విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. తెలుగు సంస్కృతిని విద్యార్థులకు చాటి చెప్పేందుకు తమ విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించమని వివరించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించారు. సంక్రాంతి సంబరాల్లో ఓవెల్ విద్యాసంస్థల జి ఎం మహదేవ్, ప్రిన్సిపాల్ సుబ్బారావు, ఏజీఎం సునీల్, ప్రమీల, రమా, రమణ నాయుడు తదితరులు పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలు కారణంగా పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.

కమిషనర్ తో చెన్నై ఐఐటి ప్రతినిధుల భేటీ

విశాలాంధ్ర -నెల్లూరు కార్పొరేషన్: కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ , కేంద్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి ఆదేశాల మేరకు చెన్నై ఐ.ఐ.టి ప్రతినిధుల బృందం నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ హరిత తో కార్యాలయంలో బుధవారం భేటీ అయ్యారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో వాయు కాలుష్య కారకాలు, ఉద్గారాల తీవ్రతను అధ్యయనం చేయడానికి బృందం నియమింపబడిందని కమిషనర్ తెలిపారు. బృంద ప్రతినిధులు నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పర్యటించి వివిధ సామాజిక అంశాలను అధ్యయనం చేయనున్నారని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నోడల్ అధికారి కరుణాకరన్, చెన్నై ఐ.ఐ.టి ప్రతినిధులు ఉదిత్ గుప్తా, విజయ్ పాల్, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ సంజయ్, డి.ఈ సురేష్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర - బిట్రగుంట: బోగోలు మండ లానికి చెందిన బుర్రి ప్రసాద్ దుబాయిలో పనిచేస్తూ ఇటీవల గుండెపోటు తో మరణిం చాడు. ఆయన మృతదేహాన్ని బుధవారం మండలంలోని స్వగ్రామమైన సుందరగిరి వారి కండ్రికకు తీసుకొని రావడంతో కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ఓదార్పు చెప్పారు. అదే క్రమంలో మండల కేంద్రంలోని బోగోలులో ఉలిచి కోటేశ్వరరావు కుమారుడు (3) ప్రమాదవశాత్తు మిద్దెపైనుండి కిందపడి మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు కూడా ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాలుని మరణం తనను కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల కన్వీనర్ వీర రఘు, సీనియర్ నాయకుడు తుమ్మల రమణయ్య, సాగునీటి సలహా మండలి అధ్యక్షుడు ఉప్పాల మాచర్ల, ఎంపీటీసీ మాధవ ఉన్నారు.

దర్జాగా కాలువ కబ్జా!

- నిద్రపోతున్న నగరపాలక సంస్థ అధికారులు,
- ప్రైవేటు వ్యక్తుల భూమి సైతం ఆక్రమించిన కబ్జాదారుడు
- ఆక్రమణ చెర నుంచి తమ భూమి విడిపించాలని అధికారుల చుట్టూ తిరుగుతున్న బాధితులు

విశాలాంధ్ర, నెల్లూరు (కార్పొరేషన్): నెల్లూరు నగరంలో కాలువలు, ప్రైవేటు వ్యక్తుల స్థలాలు సైతం కబ్జాకు గురవుతున్నాయి. నెల్లూరు నగరపాలక సంస్థ అధికారులు నిద్ర నటిస్తుండడంతో అక్రమ భవనాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. అడిగే వారు లేకపోవడం, అధికారుల అవినీతి కారణంగా అక్రమార్కుల ఆటలు యదేచ్ఛగా సాగిపోతున్నాయి. ఇందుకు ఉదాహరణ నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్లో వెలసిన బహుళ అంతస్తుల భవనమే. 42వ డివిజన్ లో 48వ డివిజన్ కార్పొరేటర్ నివాసం వెనుక భాగంలో సర్వే నెంబర్ 343 లో నీటిపారుదల కాలువ ఉంది. ఆ కాలువపై కబ్జాదారుడు కన్నేశాడు. తన భూమికి ఆనుకొని కాలువ పోతుండడంతో దానిని పూర్తిగా కబ్జా చేసి బహుళ అంతస్తుల భవనం నిర్మించేశాడు. పనిలో పనిగా తన భూమి పక్కనే ఉన్న 374-1బి,374/2 సర్వే నెంబర్లలో ఏడున్నర అంకణాల భూమిని కూడా ఆక్రమించేశాడు. తన భూమిని కబ్జాదారుడి చెర నుంచి విడిపించాలని బాధితుడు మండవ రామయ్య అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు. కాలువ కూడా కబ్జాకు గురైన విషయం నెల్లూరు నగరపాలక సంస్థ అధికారులు దృష్టికి తీసుకువెళ్లాడు. అయినా నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోలేదు. దాంతో బాధితుడు రామయ్య సర్వే చేసి తన భూమి తనకు చూపించాలని నెల్లూరు నగరపాలక సంస్థలో ఫీజులు కూడా చెల్లించాడు. దాంతో నెల్లూరు నగరపాలక సంస్థ అధికారులు సర్వే చేసి కాలువ కూడా కబ్జాకు గురైందని, అదేవిధంగా మండవ రామయ్య భూమి కూడా కబ్జాకు గురైందని నివేదిక ఇచ్చారు. తన

భూమి తనకు అప్పగించాలని మండవ రామయ్య నగరపాలక సంస్థ అధికారు లు చుట్టూ తిరుగుతూనే ఉన్నాడు. తాజాగా సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఈ విషయమై వినతిపత్రం అందజేశారు. సంవత్సరాలు గా తిరుగుతున్నానని అధికారు లు పట్టించుకోలేదని కమిషనర్ తో వాగ్వాదానికి దిగారు. దాంతో కమిషనర్ ఈ వ్యవహారంపై నిగ్గు తేల్చాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.

అక్రమ భవనానికి బిపిఎస్ లో క్రమబద్ధీకరణ

కాలువ కబ్జా చేసి నిర్మించిన భవనానికి 2019 సంవత్సరంలో బిపిఎస్ లో క్రమబద్ధీకరణ చేశారు. అప్పటికే తన భూమి కబ్జా గురైందని మండవ రామయ్య అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నాడు. అయినప్పటికీ అక్రమానికి సక్రమం అంటూ నెల్లూరు నగరపాలక సంస్థ అధికారులు రాజముద్ర వేశారు. ఇదిలా ఉండగా తాజాగా ఆ భవనం పై మరో అంతస్తు నిర్మాణం కూడా జరుగుతుండడం విశేషం.

పట్టణంలో రేషన్ షాపులు పరిశీలించిన ఆర్ఐ

విశాలాంధ్ర- నెల్లూరు : ఆత్మకూరు పట్టణంలోని పలు రేషన్ దుకాణాలను ఆత్మకూరు రెవెన్యూ ఇన్స్ పెక్టర్ డి పృథ్వీరాజ్ బుధవారం పరిశీలించారు. ఆత్మకూరులో తహశీల్దారు కార్యా లయంలో ఆర్ఐ గా ఇటీవల నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో పట్టణం లోని పలు రేషన్ షాపు లు పరిశీలించారు. వీరి వెంట వీఆర్వోలు రవితేజ, చంద్రమౌళి లు ఉన్నారు. సాధారణ పరిశీలనలో భాగంగా రేషన్ షాపులను పరిశీలించినట్లు ఆర్ఐ పృథ్వీరాజ్ తెలిపారు. సంక్రాంతి సందర్భంగా రేషన్ కార్డ్ దారులకు రేషన్ సరుకులు సవ్యంగా చేర్చే విధంగా రేషన్ నిర్వాహకులు చేయాలని వారికి సూచించారు. పట్టణంలోని షాప్ నెంబర్ 20 లో పరిశీలించిన సందర్భంలో అక్కడి డీలర్ మున్నా కూడా పాల్గొన్నారు.

సంక్షేమ వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షను చేపట్టారు. ఈ శిబిరాన్ని ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో అనేక సమస్యలు ఉన్నా ఈ రాష్ట్ర ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా ఉండడం సరికా దన్నారు. నిత్యావసర సరుకుల ధరలు నేడు ఆకాశాన్ని అంటుతుంటే వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు మాత్రం కేవలం రోజుకు 40 రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం చాలా బాధాకరమైన విషయం. 40 రూపాయలలో వారికి ఏ విధమైన పౌష్టిక ఆహారాన్ని అందిస్తారో ఒక్కసారి ఈ రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని ముఖ్యమంత్రి మనస్సాక్షిని ఒక్కసారి ప్రశ్నించుకోవాలని ఏఐఎస్ఎఫ్ గా కోరుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 60 శాతం అద్దె భవనాల్లో నేటికీ వసతి గృహాలు నిర్వహిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా మెస్సు బిల్లులని పెంచాలి అని ఆయన కోరారు. పెండింగ్‌లో వున్న కాస్మోటిక్ చార్జెస్, మౌలిక సదుపా యా ల కోసం ఖర్చు పెట్టిన బిల్లులను కూడా విడుదల చేయాలి అని ఆయన తెలిపారు. వసతి గృహాల్లో చదువు తున్నట్టు విద్యార్థులందరికీ కూడా సన్న బియ్యం తోనే భోజనం ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ గా తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. అదే పద్ధతుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయా లని కామాటి, కుక్ వాచ్‌మెన్ పోస్టులను కూడా భర్తీ చేయాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, నవ్యాంధ్ర విద్యార్థి జేఏసీ,ఆంధ్రప్రదేశ్ విద్యార్థిజేఏసీ, ఏపీఎస్యు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొని వారి సంఘీ భావాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు పవన్ కిషోర్, జిల్లా సహాయ కార్యదర్శి నాయక్ భాషా, నెల్లూరు నగర అధ్యక్షులు శివమ్, నెల్లూరు నగరం, రూరల్, కోవూరు ఆత్మకూర్ నాయకులు అక్షయ్, స్వరూప్, జమాల్,నియాజ్, వేణు,అబ్రహం,షాహుల్, దినేష్, బాలాజీ, అనిల్, నాయక్, నాగేంద్ర, జమాల్, అఖిల్, ముజామిల్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి: సీఐ

-కృష్ణపట్నం సర్కిల్ సీఐ వేమారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కృష్ణ పట్నం సర్కిల్ సిఐ వేమారెడ్డి వెల్లడించారు. బుధవారం ఆదాని కృష్ణపట్నం పోర్టులో నిర్వ హించిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ ను తప్పనిసరిగా పాటించాలన్నారు. టు వీలర్ డ్రైవింగ్ చేసే వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఫోర్ వీలర్ డ్రైవింగ్ లో తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడవద్దన్నారు. మద్యం, మత్తు పదార్థాలను సేవించి డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. పరిమితి వేగంతో ప్రయాణం చేయాలి ఆయన కోరారు . 87 శాతం ప్రమాదా లు తలకు గాయాల వల్ల మృతి చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదా లు వల్ల దేశంలో ఒక ఏడాదిలో సుమారు 1,55,000 మంది మృతి చెందు తున్నారని ఎక్కువగా యువతరం 25 సంవత్సరాల లోపు వారు 70 శాతం ప్రమాదాలు వల్ల మృతి చెందుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు భద్రత గురించి వివరించాలన్నారు. అదాని కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులకు కార్మికులకు ఆయన రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం పోర్టు ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రత వారోత్సవాలు సంబంధించిన కరపత్రాలను ఈ సందర్భంగా విడుదల చేశారు. అనంతరం భద్రత వారోత్సవాలు ర్యాలీని మోహిత్ షేకావత్, అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, సేఫ్టీ హెడ్ రామకృష్ణ, సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కర్, ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ డిజిఎం దివ్య ప్రణీత్ రామానంద యాదవ్, మనోహర్ బాబు, సిహెచ్ శ్రీనివాస్, గంగాసతీష్ , రవీంద్రనాథ్ ,కృష్ణపట్నం ఎస్ఐ అంజిరెడ్డి పాల్గొన్నారు.

స్వర్ణభారత్ ట్రస్ట్ శిక్షణార్థులతో ముచ్చటించిన వెంకయ్యనాయుడు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: యువత నైపుణ్యం పెంపొందించుకుని సొంత కాళ్ల మీద నిలబడాలి, మాతృభాషను ప్రోత్సహించు కోవాలని, మన మహనీయుల జీవితాల గురించి తెలుసుకోవాలని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పర్యటనలో ఉన్న మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్వర్ణ భారత్ ట్రస్ట్ లోని కౌసల్య సదనంలో యూని యన్ బ్యాంక్ ఆర్ఎస్ఇటిఐ సంయుక్త నిర్వహణలో మొబైల్ రిపేరింగ్ శిక్షణ పొందు తున్న యువతతో ముచ్చటించారు. జీవితంలో చదువుతో పాటు నైపుణ్యం అత్యంత ఆవశ్యకమన్న ఆయన, యువత నైపుణ్యాభివృద్ధి ద్వారా తమ కాళ్ల మీద తాము నిలబడటంతో పాటు, నలుగురికి ఉపాధిని అందించే విధంగా ఎదగాలని ఆకాంక్షిం చారు. జీవితంలో ఎదగటంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవటం కూడా ఆవశ్యకమన్న ఆయన, యువత ఆరోగ్యకమైన జీవనశైలిని అలవరుచుకోవాలని సూచించారు. నిత్యం యోగ, వ్యాయామం చేయటంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. జీవితంలో ఎంత ఉన్నత స్థితికి ఎదిగినా కన్నతల్లి, జన్మభూమి, మాతృభాష, మాతృదేశాన్ని, చదువు చెప్పిన గురువును మరచిపోరాదని సూచించిన ముప్పవరపు వెంకయ్యనాయుడు, మాతృభాషను ప్రోత్సహించు కోవాలని, కుటుంబ సభ్యులతో తెలుగులోనే మాట్లాడాలని సూచిం చారు. దేశాభివృద్ధికి కారణమైన మహనీయుల జీవితాల గురించి తెలుసుకోవటం యువత బాధ్యత అన్న ఆయన, మన చుట్టు పక్కల గ్రామాలకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు, రచయితలు తదితరుల గురించి తెలుసుకుని వారి జీవితాల నుంచి స్ఫూర్తి పొందాలని సూచించారు. వెంకటాచలం స్వర్ణభారత్ ట్రస్ట్ కౌసల్య సదనంలో యూనియన్ బ్యాంక్, ఆర్ఎస్ఇటిఐ సంయుక్త నిర్వ హణలో ఔత్సాహికులైన, ఆసక్తి కలిగిన యువతకు మొబైల్ రిపేరింగ్, ఏసీ రిపేరింగ్, బ్యూటీ పార్లర్ శిక్షణ, టైలరింగ్ లలో శిక్షణ అందిం చటంతో పాటు, భోజన వసతి సదుపాయాలను ఉచితంగా ఏర్పాటు చేశారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కొండాయ పాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఉషారాణి, 20 వ డివిజన్ కార్పొరేటర్ భార్య చేజర్ల కవిత విచ్చేసి రంగవల్లుల పోటీలలో గెలుపొందిన విద్యా ర్థులకు, వారి తల్లులకు బహుమతులు అందించారు. అనంతరం యస్ యస్ ఏ. ఏపిసి ఉషారాణి మాట్లా డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావును అభినం దించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరిం చాయి. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యా యులు హరీష్, సంధ్యారాణి, మాధ వి, వాలంటీర్లు, విద్యార్థులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మం నెల్లూరు రూరల్ నియోజక వర్గ పరిధిలోని 26వ డివిజన్, త్యాగరాజ నగర్, 6వ వీధి నుంచి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఆయా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్దిని వివరించి కరపత్రాలును రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అందించారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా గ్రామాల్లో, డివిజన్లలో నెలకొన్న సమస్య లను ప్రత్యక్షంగా తెలుసుకునేం దుకే ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, మాది మాటల ప్రభుత్వం కాదు అని, చేతల ప్రభుత్వం అని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 95 శాతం వరకు నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కు తుం దన్నారు. ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ కార్పొరేటర్ బూడిద సుప్రజ, డివిజన్ అధ్యక్షుడు బూడిద పురుషోత్తం యాదవ్, రాష్ట్ర ముదిరాజు కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహ ముదిరాజ్ స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకుల సమస్యలు

- పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వైసిపి తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి తెలిపారు. తిరుపతిలోని నారాయణ గ్రూపు విద్యాసంస్థలకు సంబంధించిన ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులతో బుధవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో వైసీపీ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి పాల్గొని మాట్లా డారు. ఇంత మందిని ఇక్కడ కలిసేందుకు అవకాశం కల్పించిన పెద్దలు, నారాయణకి, సహకరించిన ఏజీయం లకు, ప్రిన్సిపాల్స్‌కు ధన్య వాదాలు తెలిపారు. మొదటి నుంచి వ్యవసాయ ఆధార కుటుంబమని, పేద ప్రజలకు సేవచేయాలనే తలంపుతో ప్రతి ఆరు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంప్స్ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, కంటికి సంబంధించిన సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా కొన్ని వేల మందికి ఆపరేషన్స్ చేయించామని తెలిపారు. ప్రైవేట్ విద్యా సంస్థల యజమానుల, ఉపాధ్యా యుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని, గవర్నమెంట్ స్కూళ్లలో, కాలేజీల్లోని పనిచేసే ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఏ విధమైన బెనిఫిట్స్ పొందుతున్నారో అవన్నీ కూడా ప్రైవేటు ఉపాధ్యా యులకు, అధ్యాపకులకు కూడా వర్తించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని తెలిపారు. మీ అందరు కూడా మీతో పాటుగా మీకు తెలిసిన వాళ్లందరి చేత తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు.

ప్రభుత్వ ఉద్యోగుల టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కలెక్టరేట్ తిక్కన భవన్‌లో కలెక్టర్ కేవిఎన్ చక్రధర్ బాబు , జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, మేయర్ పొట్లూరు స్రవంతి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్, హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖల టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఉద్యోగులకు సంబంధించి ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ పరిష్కరిస్తూ, విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు సకాలంలో కారుణ్య నియామకాలు జరిపి ఉద్యోగుల అభివృద్ధికి కృషి చేస్తున్న కలెక్టర్ కెవియన్ చక్రధర్ బాబుని ఎపి.జి.ఇ.యఫ్, హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ , జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ వై వెంకటేశ్వర్లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జీఇఎఫ్ జిల్లా జనరల్ సెక్రెటరీ దేవిరెడ్డి రమణారెడ్డి, హంస జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ అమరేంద్రనాథ్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ కమల్ కిరణ్, జిల్లా ట్రెజరర్ శేషగిరిరావు, జిల్లా ఉపాధ్యక్షులు బెనర్జీ ,సచివాలయం ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సతీష్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు హరీష్ రెడ్డి ,సిటీ అధ్యక్షులు బాలు, సిటీ నాయకులు వినాయక్ యాదవ్ వైద్య ఆరోగ్యశాఖ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరిబాబు మహిళా విభాగం రిటైర్డ్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. ఇందిరా ,జిల్లా సెక్రెటరీ కల్పం శ్రీనివాసులు పాల్గొన్నారు.

జాతీయ యువజన దినోత్సవ 4కే రన్ ట్రోఫీ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్వామి వివేకానంద 160వ జయం తి, జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని బీజేవైఎం నెల్లూరు జిల్లా అధ్యక్షు లు యశ్వం త్ సింగ్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ స్థానిక ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం లో నిర్వహిస్తు న్న 4కె రన్ సంబంధించిన ట్రోఫీని కలెక్టరేట్ కార్యాలయం లో కలెక్టర్ చక్రధర్ బాబు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతను, ప్రజలను స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా బిజెవైఎం 4 కె రన్ నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లాలో యువత ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోటీల్లో పాల్గొన్న విజేతలకు ఎటువంటి ప్రవేశ నగదు లేకుండా ఉండడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కార్యదర్శి నవీన్, శివ, విజయ్, కశ్యప్ పాల్గొన్నారు.

గిరిప్రసాద్ కు వైసీపీ నాయకుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర- కోవూరు: కోవూరు జడ్పీటీసీ శ్రీలత భర్త కవర గిరి ప్రసాద్ మండలం సచివాలయలకు కన్వీనర్ గా నియమితులు అయిన సందర్భంగా బుధవారం పలువురు వైసీపీ నాయకులు ఆయనకు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కోవూరు మండలం కో ఆప్షన్ సభ్యులు, మైనార్టీ సభ్యులు జుబేర్ బాషా, ఎంపీటీసీ తలపల వేణుగోపాల్, గంగవరం ఉప సర్పంచ్ గోదా మోషా, సచివాలయం లు సిబ్బంది, పలువురు వైసీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

ఇండో సోలార్ పవర్ సంస్థ ముసుగులో ప్రభుత్వమే భూదోపిడీ: టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇండో సోలార్ పవర్ సంస్థ ముసుగులో ప్రభు త్వమే, 4,827 ఎకరాల భూదోపిడీకి సిద్ధమైందని, రామాయపట్నం పోర్టు సమీపం లోని విలువైన భూమిని, తన మనిషి ద్వారా తన పరం చేసు కునేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ఆటపడుతున్నాడని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. నెల్లూరు నుంచి జూమ్ ద్వారా ఆయన మీడియాతో మాట్లాడుతూ మాట్లాడుతూ రూ.లక్ష మూల ధనంతో, 11 నెలల క్రితం ప్రారంభమైన కంపెనీ రూ.33వేలకోట్లతో సోలార్ ప్యానెల్స్ నిర్మిస్తుందా? విజయసాయిరెడ్డి వియ్యంకుడి కొడుకు శరత్ రెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, మరోవ్యక్తి డైరెక్టర్లుగా ఉన్న కంపెనీకోసం, పేదలకు అంగుళం భూమి కూడా లేకుండా బలవంతంగా తీసుకోవాలని చూస్తారా?భూసేకరణకు సంబంధించి రైతులు వేసిన కేసుని హైకోర్టు వచ్చే నెల 6వ తేదీకి వాయిదా వేసినా, ప్రభుత్వం పేదల మెడపై కత్తిపెట్టి బలవంతంగా భూములు తీసు కోవడమేంటి? అని ఆయన ప్రశ్నించారు. పేదల కడుపు నింపే భూముల్ని పారిశ్రామిక వేత్తల ముసుగులో కొట్టేదయమే పాలకుల లక్ష్యమా? అని నిలదీశారు. ప్రజాసమస్యలు గాలికొదిలేసిన జగన్మోహన్ రెడ్డి తన బినామీలకు, సొంత మనుషులు, వారి సంస్థలకు వేలఎకరాలు, వేలకోట్ల విలువైన కాంట్రా క్టులు కట్టబెట్టే పనిలో నిమగ్న మయ్యాడన్నారు. షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ అను బంధ సంస్థఅయిన ఇండోసోలార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి, నెల్లూరుజిల్లా గుడ్లూరు మండలంలో 4,827 ఎకరాలు దోచి పెట్టడానికి రంగం సిద్ధం చేశారు. చేవూరు, రావూరు, ఏలూరుపాడు, సాలిపేట గ్రామాల పరిధిలోని ఇళ్లవద్ద బయట అంగుళం స్థలం కూడా లేకుండా ఆక్రమించాలని చూస్తు న్నారు. ఇండో సోలార్ సంస్థకు భూములు కట్టబెట్టేందుకు ప్రభుత్వం నవంబర్, డిసెంబరులో గ్రామసభలు నిర్వహిస్తే, ప్రజలు పూర్తిగా ముక్తకంఠంతో వ్యతిరేకించారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఏకగ్రీవతీర్మానం కూడా చేశారు. తమకున్న ఎకరా,2ఎకరాలతోపాటు, ఆఖరికి శ్మశానాల్ని కూడా లాక్కుంటే తాము ఏంచేయాలని అధికారుల్ని నిలదీశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కి ఆ గ్రామాల ప్రజలంతా క్యూలో నిలబడి మరీ తాము భూములు ఇచ్చే ది లేదని అర్జీలు ఇచ్చారు. వారంతా హైకోర్టుకి వెళితే, న్యాయస్థానం సదరు కేసుని ఫిబ్రవరి 6వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టులో కేసు నడుస్తున్నా, లెక్క చేయకుండా ప్రభుత్వం మళ్లీ భూసేకరణకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. ప్రభుత్వం సేకరించా లను కుంటున్న భూమి మార్కెట్ రిజిస్ట్రేషన్ ప్రకారం ఎకరం విలువ రూ.18లక్షల70వేల వరకు ఉంటే, అధికారులు రూ.21 లక్షల70వేలు ఇస్తాం. ఇస్తారా..ఛస్తారా అంటున్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మీభూముల విలువ సొమ్ముని మీ అకౌంట్లలో వేస్తాం.. మీరుఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా భూములు స్వాధీనంచేసుకుంటామనడం దుర్మార్గం కాదా? అని ప్రశ్నించారు. అక్కడి భూమి విలువ బహిరంగ మార్కెట్లో ఎకరం రూ.25 నుంచి రూ.30 లక్షలవరకు పలుకుతోంది. రాయాయ పట్నం పోర్టు కార్యక్రమాలు మొదలైతే, అక్కడ ఎకరా భూమి విలువ రూ.50 లక్షల నుంచి రూ.కోటికి పెరుగుతుంది. ఇప్పటికే రోడ్డుపక్కన ఉన్నభూమి రూ.40,రూ50 లక్షలు పలుకుతోంది. అంత విలువైన 4,827 ఎకరాల భూమిని, రైతుల అభ్యంత రాలు లెక్కచేయకుండా విశ్వేశ్వరరెడ్డి కంపెనీకి కట్టబెట్టడానికి ప్రభుత్వం ఎందుకు తొందరపడుతోంది?అని ప్రశ్నించారు. రామాయపట్నం పోర్టుకు సమీపంలో ఉన్నందునే ఇండోసోలార్ ప్రాజెక్ట్ సంస్థకు ప్రభుత్వం 4,827 ఎకరాలు దోచిపెడుతోంది. సోలార్ ప్యానెల్స్ తయారీకోసం కాదు. ఇది ముమ్మాటికీ వేలకోట్ల కుంభకోణం అన్నారు. ప్రజాస్వామ్యం బతికుందని గుర్తుంచుకోండి. రైతులకు అండగా నిలిచి ప్రభుత్వంతోతాడేపేడో తేల్చు కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

14, 15వ తేదీల్లో జీ తెలుగులో మృణాల్ ఠాకూర్ తో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: 2023- 2022 ఏడాదిలో అద్భుతమైన సీరియల్స్ , సూపర్ హిట్ కార్యక్రమాలు సినిమాలతో తెలుగు రాష్ట్రాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. జీ తెలుగు అంతే కాకుండా పండుగల సమయంలో ప్రత్యేక కార్యక్రమాలతో కూడా ఆకట్టుకుంది. ఈ సంక్రాంతి పండుగకు మరింత వినోదాన్ని అందించబోతోంది ఇందులో భాగంగా జనవరి14 వ తేదీ ఉదయం 9 గంటలకు సంక్రాంతి సంబరాలు మొదటి భాగం ప్రసారం కానుంది. టీవీ స్టార్స్‌తో పాటు ఎనర్జిటిక్ యాంకర్లు రవి, శ్యామల తమ అద్భుతమైన యాంకరింగ్‌తో అలరించారు. అంతే కాకుండా కొన్ని ఆహ్లాదకరమైన గేమ్‌లు మిమ్మల్ని కచ్చితంగా అలరిస్తాయి. ఆద్యంతం ఆకట్టుకునే కార్యక్రమాలు, జీ కుటుంబ సభ్యుల ఆటాపాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాయి . సంక్రాంతి సంబరాలకు ప్రత్యేక అతిథిగా హాజరైన క్యూట్ బబ్లీ మృణాల్ ఠాకూర్ అందరి హృదయాలను గెలుచుకున్నారు. ప్రేక్షకుల్లానే, ఆమె కూడా టీవీ స్టార్స్ ఫెర్ఫార్మెన్సులు చూసి మైమరిచిపోయారు. వాటిలో లీనమైపోయి వీక్షించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా టీవీ స్టార్‌ను రెండు టీమ్‌లుగా విభజించారు. ఈ రెండు టీమ్‌లకు హరిత , అన్నపూర్ణమ్మ లీడర్లుగా వ్యవహరించారు. ఈ రెండు టీవమ్‌లు మధ్యే డ్యాన్స్ పర్ ఫార్మెన్సులు, ఆటలు, కుండ పగుల గొట్టడం , సంక్రాంతి ప్రత్యేక భోజనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. మరోవైపు మిర్చి పాటకు జీ తెలుగు మహిళా ప్రధాన పాత్రధారుల పర్ఫార్మెన్స్ ప్రతీ ఒక్కరినీ అలరిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక రెండో భాగం ... జనవరి 15 న సాయంత్రం 6 గంటలకు ప్రసారం అవుతుంది. సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ సంక్రాంతి సంబరాలు ఈ రెండో భాగంలో ఉంటాయి. ఇక ప్రేక్షకులు అస్సలు మిస్ చేయకూడని గేమ్ జిలేబీ తినే గిమ్. ఈ గేమ్‌ను జంటల మధ్య నిర్వహించారు . నటీనటులు తమ భాగస్వామిని ఎత్తుకోవడం, వారి చేతులు ఉపయోగించకుండా జిలేబీలను తినడం ఆద్యంతం నవ్వులు పూయిస్తుంది. అంతా సరదా ఆటపాటలు మాత్రమే కాకుండా ... యాంకర్ ప్రదీప్ పూనకాలు లోడింగ్ పాట ఎంటర్టైన్మెంటును మరో లెవల్‌కు తీసుకువెళుతుంది. వీటితో పాటు బావ మనోభావాలు ఫేమ్ చంద్రిక రవి సూపర్బ్ డ్యాన్స్ , డిజె టిల్లు ఫేమ్ నేహా శెట్టి అందించే అద్భుతమైన ఫన్ ప్రేక్షకుల్ని టీవీ స్క్రీన్ కి కూడా కట్టిపడేలా చేస్తాయి . మొత్తంగా , జీ తెలుగు సంక్రాంతి సంబరాలు ప్రేక్షకులకు సరికొత్త ఆనందాన్ని అందిస్తాయనడంలో సందేహం లేదు.